## బీసీ సంక్షేమం

- ప్రస్తుత టిడీపి ప్రభుత్వం ప్రతి ఏటా రూ. 10,000 కోట్లతో, 5 సంవత్సరాలలో రూ. 50,000 కోట్లు ఖర్చుచేస్తామని చెప్పి, ఈ 5 సంవత్సరాలలో కనీసం రూ. 20,000 కోట్లు కూడా ఖర్చు చేయలేదు. మనం బీసీల అభ్యున్నతికి సంవత్సరానికి **రూ. 15,000** కోట్ల చొప్పున 5 సం॥లలో **రూ. 75,000** కోట్లు ప్రత్యేక ఉప ప్రణాళిక ద్వారా ఖర్చు చేస్తాం.
- రాజకీయ ఎదుగుదల కోసం అన్ని నామినేటెడ్ పదవుల్లో (దేవాలయ ట్రస్టుబోర్డులు, మార్కెట్‌యార్డు కమిటీలు, కార్పొరేషన్లు తదితర) బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీలకు 50% రిజర్వేషన్లు కల్పిస్తాం, అంతేకాదు ఆర్థిక ఎదుగుదల కోసం అన్ని నామినేటెడ్, కాంట్రాక్ట్ వర్క్‌లలో కూడా 50% బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనారిటీలకు రిజర్వేషన్ కల్పిస్తూ చట్టం తీసుకువస్తాం.
- బీసీల్లోని అన్ని ఉప కులాలకు ప్రత్యేకంగా కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వైఎస్ఆర్ చేయూత పథకానికి ఎంత అవసరమైతే అంత నిధులు కేటాయించి వారి అభ్యున్నతికి తోడుగా ఉంటాం.
- బీసీ చెల్లెమ్మల వివాహానికి 'వైఎస్ఆర్ పెళ్ళి కానుకగా, ప్రస్తుత ప్రభుత్వం ఇస్తున్న రూ. 35,000లని **రూ. 50,000** లకు పెంచుతాం.
- ప్రాతినిధ్యం లేని కులాలకు ఎంత వీలైతే అంత చట్ట సభల్లో అవకాశం కల్పించడానికి చిత్తశుద్ధితో కృషి చేస్తాం.
- బీసీ జనగణన చేసి చట్ట సభల్లో బీసీలకు రిజర్వేషన్‌లు కల్పించాలని కోరుతూ అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి సిఫార్సు చేస్తూ పంపిస్తాం.
- శాశ్వత ప్రాతిపదికన బీసి కమీషన్ ఏర్పాటు చేసి చట్టబద్ధత కల్పిస్తాం. ఆ కమీషన్ పరిధిని విస్తరించి, ఎటువంటి రాజకీయ ఒత్తిడి లేకుండా ఆ కమీషన్ పారదర్శకంగా పనిచేసే పరిస్థితి కల్పిస్తాం. బీసిల సమస్యల్ని పరిష్కరించేందుకు, కులం సర్టిఫికేట్ దగ్గర నుంచి గ్రూపుల మార్పిడి వరకు, ఎం.బి.సి.ల వ్యవహారమైతేనేమి రోజు వారి బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలైతేనేమి రాష్ట్రం పరిధిలోలేనివి కేంద్రానికి సిఫార్సు చేసి పంపించే అంశాలైతేనేమి, వీటన్నింటిని పరిష్కరించేందుకు శాశ్వత ప్రాతిపదికన బీసి కమీషన్‌ను చట్టబద్ధంగా, పారదర్శకంగా ఏర్పాటు చేస్తాం. రాష్ట్ర పరిధిలోని అంశాలు ఇక్కడే పరిష్కరిస్తూ, కేంద్ర పరిధిలోని అంశాలైతే, ఆ కమీషన్ ఇచ్చిన శాస్త్రీయ నివేదికను పొందుపరుస్తూ కేంద్రానికి తీర్మానం చేసి పంపుతాం.
- ప్రమాదవశాత్తు బీసీ కులాలకు చెందినవారు మరణిస్తే వారి కుటుంబానికి వైఎస్ఆర్ బీమా ద్వారా **రూ. 5,00,000** ఇస్తాం.

## నాయీబ్రాహ్మణులు, టైలర్లు & రజకులు

- షాపులు ఉన్న నాయీ బ్రాహ్మణులకు, లాండ్రీషాపు ఉన్న రజకులకు, టైలర్ షాపులున్న టైలర్లకు సంవత్సరానికి **రూ. 10,000** ఆర్థిక సహాయం చేస్తాం, వారికి తోడుగా ఉంటాం.

## మత్స్యకారులు

- మత్స్యకారులకు వేట నిషేధ సమయంలో (ఏప్రిల్15–జూన్14) ఆర్థిక సహాయం రూ. 4,000 వేలు నుంచి **రూ. 10,000** పెంచుతాం.
- మత్స్యకారుల పడవలకు కొత్తగా అనుమతులు మంజూరు చేస్తాం. మత్స్యకారులకు ఇచ్చే డీజిల్‌పై సబ్సిడిని, డెడికేటెడ్ పెట్రోల్ బంకులద్వారా డీజిల్ పట్టుకునేటప్పుడే చేతికి అందేట్టుగా అమలు చేస్తాం.
- ప్రమాదవశాత్తు మరణించిన మత్స్యకారుల కుటుంబానికి రూ. 10 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇస్తాం.

## చేనేత కార్మికులు

- మగ్గం ఉన్న చేనేత కుటుంబాలకు సంవత్సరానికి **రూ. 24,000** ప్రోత్సాహకంగా ఇస్తాం.

## కులవృత్తిదారులు & చిరువ్యాపారులు

- కులవృత్తిదారులు మరియు చిరు వ్యాపారులకు (ఫుట్‌పాత్‌మీద సామాన్లు అమ్ముకునేవారికి, తోపుడు బండ్లమీద కూరగాయలు, టిఫెన్లు అమ్ముకునేవారికి ఇంకా అనేకమైన చిరువ్యాపారులు) రోజుకు రూ. 2,000 నుండి రూ. 3,000 పెట్టుబడి కోసం రూ. 3, 4 నుంచి 10 రూ॥ వడ్డీతో అప్పులు తీసుకుని అవస్థలు పడుతున్న ఆ చిరు వ్యాపారులకు గుర్తింపు కార్డులిచ్చి, **రూ. 10,000 సున్నా వడ్డీకే** ఇస్తాం. ఆసొమ్మును వారు ఎప్పుడైన తీసుకోవచ్చు.

## కాపు సంక్షేమం

- దేశంలో వివిధ రాష్ట్రాలలో జాట్లు, గుజ్జర్లు, పటేళ్ళు, మనరాష్ట్రంలో కాపు సోదరులు వీరంతా కూడా రిజర్వేషన్ కల్పించాలని కోరుతూవున్న పరిస్థితి మనము గమనిస్తూనే ఉన్నాం. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం ఏ రాష్ట్రంలో కూడా రిజర్వేషన్లు 50% మించకూడదన్న నిబంధన మనందరికి తెలిసిన చిక్కుముడి. ఇది తెలిసికూడా టి.డి.పి. తమ గత ఎన్నికల ప్రణాళికలో కాపులను బి.సి.లలో కలుపుతామని మోసపూరితమైన హామీ ఇచ్చారు. మనపరిధిలో లేని విషయంలో మనం ప్రయత్నం చేస్తామని చెప్పగలం కానీ అంతకుమించి రిజర్వేషన్ కల్పిస్తామని చెప్తే అది ప్రజలను మభ్యపెట్టే చర్యే అవుతుంది. ఈ నేపథ్యంలో కాపు రిజర్వేషన్ల విషయంలో మా వైఖరి ఎప్పుడూ ఒక్కటే. మొదటి నుంచి మేము చెపుతూ ఉన్నట్టుగానే బిసి హక్కులకు భంగం కలుగకుండా వారి ప్రయోజనాలకు నష్టం రాకుండా జరిగే రిజర్వేషన్లకు మా మద్దతు ఎప్పుడూ ఉంటుంది. ప్రస్తుత ప్రభుత్వం కాపు రిజర్వేషన్ల విషయంలో మోసం చేయడమే కాకుండా, సంవత్సరానికి రూ. 1,000 కోట్ల చొప్పున 5 సంవత్సరాలలో రూ. 5,000 కోట్లు కేటాయిస్తామని హామీ ఇచ్చి ఈ 5 సంవత్సరాలలో కేవలం రూ. 1,340 కోట్లు కేటాయించిన నేపథ్యంలో, మేము ప్రభుత్వంలోకి వచ్చాక కాపు కార్పొరేషన్‌కు సం॥రానికి **రూ. 2,000** కోట్లు చొప్పున 5 సంవత్సరాలకు కలిపి **రూ. 10,000** కోట్లు కేటాయిస్తాం, ఖర్చు చేస్తాం.

## ఆర్యవైశ్యులు

- ఆర్యవైశ్యులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేస్తాం. ఆర్యవైశ్య సత్రాలను నడిపే హక్కు వారికే ఇస్తాం.

## న్యాయవాదులు

- జూనియర్ న్యాయవాదులకు మొదటి 3 సంవత్సరాల ప్రాక్టీస్ పీరియడ్‌లో ప్రతి నెల **రూ. 5,000** స్టైఫండ్ ఇస్తాం.
- న్యాయవాదుల వెల్‌ఫేర్ ఫండ్ కోసం రూ. 100 కోట్లు కేటాయిస్తాం.
- హైకోర్టులో ప్రాక్టీస్ చేస్తున్న న్యాయవాదులకు ఇండ్లస్థలాలు తక్కువ ధరకు ఇస్తాం.

## హిందూ దేవాలయాలు

- అర్చకులకు రిటైర్మెంట్ విధానాన్ని రద్దు చేస్తాం.
- 6సి దేవాలయాల్లో పనిచేసే అర్చకులకు మార్చి 2019 జి ఒ లో సూచించిన వేతనం కంటే అదనంగా 25% జీతాలు పెంచుతాం.
- దేవాలయాల్లో ధూప, దీప నైవేద్యాలు మరియు అర్చకుల వేతనాల కోసం పంచాయితి జనాభా బట్టి నెలకు **రూ. 10,000 నుంచి రూ. 35,000** వరకు ఇస్తాం.
- అర్చకులకు ఇళ్ళ స్థలాలు కేటాయించి వారికి ఇళ్ళు కట్టిస్తాం.

## ముస్లిం మైనారిటీలు

- మైనారిటీల సబ్‌ప్లాన్‌ను పారదర్శకంగా అమలు చేస్తాం.
- వక్ఫ్ బోర్డ్, ముస్లిం మైనారిటీలకు సంబంధించిన స్థిర–చర ఆస్తులను రీసర్వే చేయించి పూర్తిస్థాయిలో శాశ్వత ప్రాతిపదికన వాటిని పరిరక్షిస్తూ, స్థిర ఆస్తులను డిజిటలైజ్ చేయించి, ఆయా వర్గాల ప్రజల అభివృద్ధికి ఉపయోగపడే విధంగా ప్రత్యేక ప్రణాళికను ఏర్పాటు చేస్తాం.
- ముస్లిం మైనారిటి చెల్లెమ్మల వివాహానికి వైఎస్ఆర్ కానుకగా **రూ. 1,00,000** ఇస్తాం.
- హజ్‌యాత్రకు వెళ్ళే ముస్లింలకు ఆర్థిక సహాయం చేస్తాం.
- ఇమామ్‌లకు ఇళ్ళ స్థలాలు కేటాయించి వారికి ఇళ్ళు కట్టిస్తాం.
- మసీదులో ఇమామ్‌లు, మౌజామ్‌లకు గౌరవ వేతనం కోసం నెలకు **రూ. 15,000** ఇస్తాం.
- ప్రమాదవశాత్తు ముస్లిం మైనారిటికి చెందినవారు మరణిస్తే వారి కుటుంబానికి వైఎస్ఆర్ బీమా ద్వారా **రూ. 5,00,000** ఇస్తాం.

## క్రిష్టియన్ మైనారిటీలు

- క్రిష్టియన్ మైనారిటి చెల్లెమ్మల వివాహానికి వైఎస్ఆర్ కానుకగా **రూ. 1,00,000** ఇస్తాం.
- పాస్టర్లకు వివాహ రిజిస్ట్రార్ లైసెన్స్ పద్ధతిని సులభతరం చేస్తాం.
- పాస్టర్లకు **రూ. 5,000** తగ్గకుండా గౌరవ వేతనం ఇస్తాం.
- హోలీ ల్యాండ్ యాత్రకు వెళ్ళే క్రిష్టియన్స్‌కు ఆర్థిక సహాయం చేస్తాం.
- పాస్టర్లలకు ఇళ్ళ స్థలాలు కేటాయించి వారికి ఇళ్ళు కట్టిస్తాం.
- ప్రమాదవశాత్తు క్రిష్టియన్ మైనారిటికి చెందినవారు మరణిస్తే వారి కుటుంబానికి వైఎస్ఆర్ బీమా ద్వారా **రూ. 5,00,000** ఇస్తాం.

## అగ్ర కులాల సంక్షేమం

- అన్ని అగ్ర కులాల (క్షత్రియ, వైశ్య, బ్రాహ్మణ, రెడ్డి, కమ్మ తదితర) వారికి కూడా కార్పొరేషన్లు ఏర్పాటు చేస్తాం.
- ఆ కార్పొరేషన్ లకు తగిన నిధులు కేటాయించి ఆయా కులాలకు చెందిన పేదలకు అండగా ఉంటాం.

## సుపరిపాలన

- కుల, వర్గ, మతతత్వాలు లేని సమ సమాజ నిర్మాణానికి కావలసిన సుపరిపాలన అందిస్తాం.
- రాష్ట్రంలో భూములన్నింటినీ "సమగ్ర రీ సర్వే" చేయించి భూయజమానులకు శాశ్వత యాజమాన్య హక్కు కలుగజేస్తాం.
- ప్రతి పార్లమెంట్ నియోజకవర్గాన్ని ఒక జిల్లాగా చేస్తాం. పరిపాలన ప్రజల దగ్గరకు తీసుకువెళ్ళేందుకు చర్యలు చేపడతాం.
- "రాజధానిని ఫ్రీ జోన్" గా (అందరికీ ఉద్యోగ అవకాశాలు ఉండే విధంగా) గుర్తిస్తూ నిజమైన వికేంద్రీకరణే లక్ష్యంగా రాష్ట్రంలోని మూడు ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి చేస్తాం.
- గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాధించే దిశగా 'గ్రామ సచివాలయాలు' మరియు పట్టణాలలో 'వార్డు సచివాలయాలు' ఏర్పాటు చేసి గ్రామ మరియు ఆయా వార్డుల సమగ్రాభివృద్ధికి ప్రభుత్వ పథకాలన్నింటిని ప్రజల దగ్గరకు తీసుకుపోయేందుకు కేంద్రంగా చేస్తాం. అంతేకాదు లంచాలకు తావులేకుండా ప్రభుత్వ పథకాలన్ని 50 ఇళ్ళకు ఓ గ్రామ వాలంటీరు లేదా వార్డు వాలంటీర్లచే డోర్ డెలివరి చేయిస్తాం.

## ప్రభుత్వ ఉద్యోగులు

- సి.పి.ఎస్ రద్దు చేస్తాం, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తాం.
- ఉద్యోగులు కోరుకున్న విధంగా అధికారంలోకి రాగానే **27% IR** ఇస్తాం. అంతేకాదు సకాలంలో PRC అమలు పరుస్తాం.
- **ఎ.పి.ఎస్.ఆర్.టి.సి.** ని ప్రభుత్వంలో విలీనం చేస్తాం.
- అన్ని ప్రభుత్వ శాఖల్లో ఉన్న కాంట్రాక్టు ఉద్యోగులను వారి అర్హత, సర్వీసును పరిగణనలోకి తీసుకుని వీలైనంత ఎక్కువ మందిని రెగ్యులరైజ్ చేస్తాం.
- 'సమాన పనికి–సమాన వేతనం' ప్రాతిపదికగా అవుట్ సోర్సింగ్ వారికి న్యాయం చేస్తాం.
- పెన్షనర్స్ సమస్యల పరిష్కారానికి ప్రతి జిల్లాలో ప్రత్యేక సెల్ ఏర్పాటు చేస్తాం.
- పోలీసులు ఎప్పటినుంచో ఎదురు చూస్తున్న వీక్లీ ఆఫ్‌ను అమలు చేస్తాం.
- సైనికులు, మాజీ సైనికులు చట్టం వారికి కల్పించిన రాయితీలు / హక్కులు కూడా పొందలేని పరిస్థితుల్లో ఉన్నారు. వీటిని మారుస్తూ వీరికి గౌరవమిస్తూ ప్రతి జిల్లా కలెక్టరేట్‌లో ఒక ప్రత్యేక సెల్ ఏర్పాటు చేసి వారి సమస్యలను యుద్ధప్రాతిపదికన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటాం.
- ప్రస్తుత ప్రభుత్వ హయాంలో ఉద్యోగుల మీద ఆరాచకాలు పెరిగిపోయాయి. మన ప్రభుత్వం రాగానే ఉద్యోగులు నిర్భయంగా పనిచేసుకునే స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పిస్తాం.
- అంగన్‌వాడి మరియు ఆశా వర్కర్ల, హోంగార్డుల జీతాలు, తెలంగాణ ప్రభుత్వం ఇస్తున్న జీతాలకన్నా రూ. 1,000 ఎక్కువ ఇచ్చి వారి పరిస్థితి మెరుగుపరుస్తాం. మనరాష్ట్రంలో తక్కువగా జీతం తీసుకుంటున్న వి.ఓ.ఏ, సంఘమిత్ర, యానిమేటర్ల జీతాలు రూ. 10,000కు పెంచుతాం. వి.ఆర్.ఒ, వి.ఆర్.ఎ జీతాల మరియు ఉద్యోగ సమస్యలు పరిష్కరిస్తాం.
- ప్రభుత్వ ఉద్యోగులకు, ఆయా ప్రాంతాలలో ఇళ్ళ స్థలాలు లేని వారికి ఇళ్ళ స్థలాలు ఇస్తాం.

## పరిశ్రమలు

- **ప్రత్యేక హోదా** దేవుడి దయతో సాదిద్దాం తద్వారా ఉద్యోగాల విప్లవం తీసుకువస్తాం.
- పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహకాలుగా ఇస్తున్న రాయితీలకు (భూమి, పన్ను, విద్యుత్తు తదితర) తోడు APIDCని పునరుద్ధరించి తద్వారా నిరుద్యోగ యువతకు సబ్సిడి అందించి కొత్త అద్యాయానికి శ్రీకారం చుడతాం.

# వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ

# మేనిఫెస్టో 2019



## వైఎస్సార్ రైతు భరోసా

- ప్రతి రైతు కుటుంబానికి పెట్టుబడి కోసం రూ. 50వేలు ఇస్తాం. పంటవేసే సమయానికి మే నెలలో రూ. 12,500 చొప్పున ఇస్తాం.
- పంట బీమా గురించి రైతులు ఆలోచించాల్సిన పనిలేదు. రైతన్న చెల్లించాల్సిన బీమా ప్రీమియం మొత్తాన్ని మేమే చెల్లిస్తాం.
- రైతన్నలకి వడ్డీలేని పంట రుణాలు ఇస్తాం.
- రైతులకు ఉచితంగా బోర్లు వేయిస్తాం.
- వ్యవసాయానికి పగటిపూటే 9 గం. ఉచిత కరెంట్.
- ఆక్వారైతులకు కరెంటు ఛార్జీలు యూనిట్‌కు రూ. 1.50కే ఇస్తాం.
- రూ. 3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు, పంట వేసే ముందే రేట్లు కూడా ప్రకటిస్తాం. గిట్టుబాటు ధరకు గ్యారంటీ ఇస్తాం.
- రూ. 4 వేల కోట్లతో ప్రకృతి విపత్తుల సహాయ నిధి ఏర్పాటు.
- ప్రతి నియోజకవర్గంలో శీతలీకరణ గిడ్డంగులు, గోదాములు మరియు అవసరం మేరకు ప్రతి నియోజక వర్గంలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ ఏర్పాటు.
- మొదటి ఏడాది సహకార రంగాన్ని పునరుద్ధరిస్తాం. రెండవ ఏడాది నుంచి సహకార డైరీకి పాలు పోసే ప్రతి పాడి రైతుకు లీటరుకు రూ. 4 బోనస్.
- వ్యవసాయ ట్రాక్టర్లకు రోడ్ టాక్స్ రద్దు చేస్తాం, టోల్ టాక్స్ రద్దు చేస్తాం.
- ప్రమాదవశాత్తు లేదా ఆత్మహత్య చేసుకుని చనిపోయిన రైతు కుటుంబానికి వైయస్ఆర్ బీమా ద్వారా రూ. 7లక్షలు ఇస్తాం. అంతే కాదు ఆ డబ్బును అప్పులవాళ్ళకు చెందకుండా అసెంబ్లీలో చట్టాన్ని తీసుకువచ్చి ఆ రైతు కుటుంబానికి అండగా ఉంటాం.

**ఉజ్జాయింపుగా సంవత్సరానికి రూ. 12, 500- 1 లక్ష**

(12,500 + ఉచిత బోర్లు + ఉచిత విద్యుత్తు + 0% వడ్డీ సొమ్ము + ట్రాక్టర్ల రోడ్ టాక్స్)

## అందరికి వైఎస్సార్ ఆరోగ్యశ్రీ

- వార్షిక ఆదాయం **రూ. 5,00,000** దాటని అన్ని వర్గాల వారికి వైఎస్సార్ ఆరోగ్యశ్రీ వర్తింపు.
- వైద్యం ఖర్చు రూ. 1,000 దాటితే ఆరోగ్యశ్రీ వర్తింపు.
- ఎన్ని లక్షలు ఖర్చయినా ఆరోగ్యశ్రీ ద్వారా పూర్తిగా ఉచిత వైద్యం.
- ఎక్కడ చికిత్స చేయించుకున్నా (హైదరాబాద్, బెంగుళూరు, చెన్నై మొదలగునవి) ఆరోగ్యశ్రీ వర్తింపు.
- అన్ని రకాల వ్యాధులు, ఆపరేషన్లు ఆరోగ్యశ్రీ పరిధిలోకి.
- ఆపరేషన్ లేదా జబ్బు చేసిన వ్యక్తికి చికిత్స తరువాత విశ్రాంతి సమయంలో ఆ కుటుంబానికి అండగా ఆర్థిక సహాయం.
- కిడ్నీ వ్యాధి, తలసేమియా ఇంకా ఇటువంటి దీర్ఘ కాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి ప్రత్యేకంగా రూ. 10,000 పింఛన్ నెల నెలా ఇస్తాం.
- ఆరోగ్య శ్రీ సేవలు ఇంకా మెరుగ్గా పకడ్బందీగా అందిస్తూనే మరోవైపు రెండేళ్లలోగా కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులను తీర్చిదిద్దుతాం. ప్రస్తుత ప్రభుత్వ ఆసుపత్రుల ముఖచిత్రాలు (ఫోటోలు) మీముందుంచుతాం. రెండేళ్ళ తర్వాత ఆ ఆసుపత్రి దశ దిశ మార్చి మారిన ముఖచిత్రాలు మీ ముందుంచుతాం. ప్రభుత్వ ఆసుపత్రుల్లో డాక్టర్ల సంఖ్య అవసరమైన మేరకు పూర్తిగా పెంచుతాం.

**ఉజ్జాయింపుగా సంవత్సరానికి రూ. 1 లక్ష - 10 లక్షలు**

## అమ్మఒడి

- పిల్లల చదువులకు ఏ పేదింటి తల్లీ భయపడొద్దు.
- పిల్లలని బడికి పంపితే చాలు ప్రతి తల్లికి సంవత్సరానికి రూ. 15,000 ఇస్తాం.

**సంవత్సరానికి రూ. 15,000**

## వైఎస్సార్ చేయూత

- వైయస్ఆర్ చేయూత ద్వారా ప్రతి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ అక్కలకు తోడుగా ఉంటాం.
- ప్రస్తుత కార్పొరేషన్ల వ్యవస్థను ప్రక్షాళన చేస్తూ అందరికీ మేలు జరిగేలా, ఏ కొందరికో అరకొరగ ఇస్తూ అది కూడా లంచం లేనిదే ఇవ్వని పరిస్థితులను మారుస్తూ పారదర్శక ప్రమాణాలను తీసుకువస్తాం.
- 45 సంవత్సరాలు నిండిన ప్రతి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ అక్కలకు వైయస్ఆర్ చేయూత ద్వారా మొదటి ఏడాది తరువాత దశలవారీగా రూ. 75 వేలు ఆయా కార్పొరేషన్ల ద్వారా ఉచితంగా ఇస్తాం.

**రూ. 75,000**

## పింఛన్ల పెంపు


- ప్రస్తుతం ఉన్న పింఛన్ల అర్హత వయస్సు 65 నుంచి 60కి తగ్గిస్తాం.
- అవ్వా తాతల పింఛన్ రూ. 3,000 వరకు పెంచుకుంటూ పోతాం.
- వికలాంగులకు పింఛన్ రూ. 3,000 ఇస్తాం.

**ఉజ్జాయింపు సంవత్సరానికి రూ. 36,000-72,000**

## పేదలందరికీ ఇళ్ళు

- ఇల్లు లేని పేదలందరికీ పార్టీలు, కులాలు, మతాలు, వర్గాలు చూడకుండా పక్కా ఇళ్ళు కట్టిస్తాం.
- ఐదేళ్ళలో 25 లక్షల పక్కా ఇళ్ళు కట్టిస్తాం.
- ఇళ్ళ స్థలాలు లేని నిరుపేదలకు ఇళ్ళ స్థలాలు ఇస్తాం. వారిపేరునే రిజిస్ట్రేషన్ చేస్తాం, ఇళ్ళు కూడా కట్టిస్తాం.
- ఇల్లు ఇచ్చే రోజునే ఆ ఇంట్లోని అక్క చెల్లెమ్మల పేరుతో రిజిస్ట్రేషన్.
- అంతే కాదు డబ్బు అవసరమైతే అదే ఇంటి మీద పావలా వడ్డీకే రుణం వచ్చేట్టుగా బ్యాంక్‌లతో మాట్లాడుతాం.

**రూ. 2 -5 లక్షలు**




## ఫీజు రీయింబర్స్‌మెంట్

- పేదవారి చదువుకు అయ్యే ఖర్చును పూర్తిగా భరిస్తాం.
- పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పాటు వసతి, భోజనం కోసం అదనంగా ఏటా రూ. 20 వేలు ప్రతి విద్యార్థికి ఇస్తాం.

**ఉజ్జాయింపుగా రూ. 1 లక్ష - 1,50,000**

(ఫీజు ఎంతైతే అంతా + రూ. 20,000)

## వైఎస్సార్ జలయజ్ఞం

- దివంగత మహానేత వైఎస్ఆర్ కలలు కన్న జలయజ్ఞాన్ని పూర్తి చేస్తాం
- పోలవరం, పూలసుబ్బయ్య వెలిగొండ సహా అన్ని ప్రాజెక్టులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తాం
- రక్షిత మంచినీరు - సాగునీరు కల నిజంచేస్తాం. చెరువులను పునరుద్ధరిస్తాం, జలకళను తీసుకోస్తాం.

**లక్షలాది రైతుకుటుంబాలకు వెలకట్టలేని లబ్ధి**

**మన ఇంటికి వై యస్ పాలన వస్తుంది**

## యువత - ఉపాధి

- ప్రత్యేక హోదా సాధన కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్నాము సాధించే వరకు చేస్తూనే ఉంటాం. హోదా సాధన ద్వారా ఉద్యోగాల విప్లవం తీసుకొస్తాం.
- ప్రతి గ్రామంలో గ్రామసచివాలయం ద్వారా అదే ఊరిలోని 10 మంది యువతకి ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తాం.
- అంతేకాదు ప్రతి గ్రామంలో, వార్డ్‌లో 50 ఇళ్లకు ఒకరు చొప్పున సేవా దృక్పథం ఉన్న యువతీ/యువకులని నెలకు రూ. 5వేల గౌరవ వేతనంతో గ్రామ వాలంటీర్‌గా, వార్డ్ వాలంటీర్‌గా నియమిస్తాం. వారు గ్రామ సచివాలయానికి, వార్డ్ సచివాలయానికి అనుసంధాన కర్తగా ఉండి ఆ 50 ఇళ్లకు ప్రభుత్వ పథకాలు, వాటిలో భాగంగా నవరత్నాల ద్వారా అందించే పథకాలు, వైఎస్ఆర్ రైతుభరోసా నుండి వైఎస్ఆర్ చేయూత వరకు అన్ని పథకాలు ఇంటివద్దకే అందేలా డోర్ డెలివరీ చేస్తారు. వీళ్లకి ఇంతకన్నా మెరుగైన ఉద్యోగాలు బయట ఎక్కడైనా వచ్చేవరకూ సేవా దృక్పథంతో ఈ సేవలను ఆ గ్రామంలో, వార్డులలో ఆయా సచివాలయాలతో అనుసందానమై అందిస్తారు.
- ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ, రేషన్, పింఛన్ మొదలగు వాటికి సంబంధించిన సమస్యలేవైనా 72 గంటల్లోనే గ్రామ సచివాలయాల, వార్డు సచివాలయాల ద్వారా పరిష్కరిస్తాం.
- రాష్ట్రంలో ప్రస్తుతం ఖాళీగా ఉన్న దాదాపు 2,30,000 లక్షల ఉద్యోగాలను భర్తీ చేయడంతో పాటు ప్రతి సంవత్సరం జనవరి 1వ తేదీన ప్రభుత్వ ఉద్యోగాల భర్తీకి క్యాలెండర్‌ను విడుదల చేస్తాం.
- ఆంధ్ర ప్రదేశ్‌లో ఉన్న పరిశ్రమల్లో 75% ఉద్యోగాలు స్థానికులకే ఇచ్చేలా అసెంబ్లీ మొదటి సమావేశాల్లోనే బిల్లును తీసుకొస్తాం. జిల్లాను ఒక యూనిట్‌గా తీసుకుని జిల్లాలోని పరిశ్రమలకు అనుకూలంగా, వారికి ఏరకమైన స్కిల్స్ కావాలి అన్న విషయాలమీద, వారిని కూడా భాగస్వాములుగా చేస్తూ ప్రతి జిల్లాలోనూ స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌లను ఏర్పాటు చేస్తాం. ఉచితంగా మన పిల్లలకు ట్రైనింగ్ ఇప్పిస్తాం.
- గవర్నమెంట్ కాంట్రాక్టులు ఏవైతే ఉంటాయో కార్లు, బస్సులు అద్దెకు తీసుకోవడం మొదలు, ఇంకా ఇటువంటి ఇతరత్రా ఆదాయాన్నిచ్చే గవర్నమెంట్ కాంట్రాక్టులు అన్నీ నిరుద్యోగ యువతకే ఇచ్చేట్టుగా చట్టాన్ని తెస్తాం. అంతేకాదు వారికి తోడుగా వుండేందుకు, వారు కార్లు కాని, బస్సులు కాని ఇతరత్రా వాహనాలు, పరికరాలు కొనేందుకు సబ్సిడీ కూడా ఇస్తాం. అంతేకాదు బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టి యువతకు 50% రిజర్వేషన్ కూడా కేటాయిస్తాం.

**2,30,000 ఖాళీగా ఉన్న ఉద్యోగాల భర్తీ**

**గ్రామ సచివాలయాల్లో 1,60,000 ఉద్యోగాలు**

**3,50,000 గ్రామ వాలంటీర్లు**

## వైఎస్సార్ ఆసరా


- ఎన్నికల రోజు వరకు అక్కచెల్లెమ్మలకు ఉన్న పొదుపు సంఘాల రుణాల మొత్తం సొమ్మును 4 దఫాలుగా నేరుగా వారి చేతికే అందిస్తాం.
- అంతే కాదు మళ్లీ సున్నా వడ్డీకే రుణాల విప్లవం తెస్తాం ఆ వడ్డీ డబ్బు మేమే బ్యాంక్‌లకు అక్కచెల్లెమ్మల తరపున కడతాం.

**ఉజ్జాయింపుగా సంవత్సరానికి రూ. 50,000**

## మద్యపాన నిషేధం

- కాపురాల్లో మద్యం చిచ్చుపెడుతోంది.
- మానవ సంబంధాలు ధ్వంసమైపోతున్నాయి.
- అందుకే అధికారంలోకి వచ్చిన తర్వాత మూడు దశల్లో మద్యాన్ని నిషేధిస్తాం, మద్యాన్ని 5 స్టార్ హోటల్స్‌కి మాత్రమే పరిమితం చేస్తాం.

**లక్షలాది కుటుంబాల్లో వెలకట్టలేని సంతోషం**




## కౌలు రైతులు

- భూయజమానులకు ఇబ్బంది లేకుండా కౌలు రైతులకు పంటపై హక్కు ఉండేటట్లుగా (11 నెలలకు మించకుండా) రైతుల భూములకు రక్షణ కల్పిస్తూ చట్టసవరణలు చేస్తాం. కౌలు రైతులకు వడ్డీలేని రుణాలు ఇప్పిస్తాం. ఆ కాల వ్యవధిలో పంటకు సంబందించిన అన్ని రాయితీలు ప్రయోజనాలు వారికే అందేటట్లుగా చేస్తాం. ఇంతేకాదు నవరత్నాల్లో రైతులకు చెప్పిన మిగిలిన అన్ని హామీలు కూడా, పంట బీమా దగ్గర నుంచి వడ్డీలేని రుణాల వరకు, 9 గం॥ల ఉచిత విద్యుత్ నుండి గిట్టుబాటు ధరల గ్యారంటీ వరకు, ప్రమాదవశాత్తు లేదా ఆత్మహత్య చేసుకున్న రైతు కుటుంబానికి వైఎస్ఆర్ బీమా ద్వారా రూ. 7 లక్షలు దాకా, ఇలా ప్రతి అంశము ఈ కౌలు రైతులందరికి వర్తింప చేస్తాం.
- ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ కౌలు రైతులకు **రైతు భరోసా** క్రింద ఏటా ఇచ్చే **రూ. 12,500** పెట్టుబడి సొమ్ము వీరికి అదనంగా ఇస్తాం.

## అగ్రిగోల్డ్

- చెప్పిన మాట ప్రకారం అగ్రిగోల్డ్ బాధితులకు **రూ. 1,150** కోట్లు కేటాయించి, తద్వారా గవర్నమెంట్ లెక్కల ప్రకారం ఉన్న **13 లక్షల** మంది బాధితులకు మేలు వెంటనే చేస్తాం. మిగిలిన వారికి త్వరితగతిన పరిష్కారం చూపించే దిశగా అడుగులు వేస్తాం.



## పట్టణ గృహ నిర్మాణం

- పట్టణ గృహ నిర్మాణపథకం క్రింద నిర్మించే ఒక్కొక్క ఇల్లు 300 అడుగులట! అడుగుకు రూ. 2,000 తో పేదవారికి అమ్మారు. ఇందులో 3 లక్షల రూపాయలు పేదవాడి పేరుతో అప్పుగా రాసుకొని ఆ అప్పు భారం 20 ఏళ్ళ పాటు నెల నెలా రూ. 3,000 లు తిరిగి కట్టాల్సిన పరిస్థితి. ఈ అప్పుభారం రద్దుచేసి ఆ భారాన్ని పూర్తిగా ప్రభుత్వం భరిస్తుంది.



## యాదవులు

- తిరుమలలో శ్రీవారి గర్భగుడి తలుపులు సన్నిధి గొల్లలు తెరిచే సాంప్రదాయం పునరుద్ధరిస్తాం.
- గొర్రెల కాపరులకు చనిపోయిన ప్రతి గొర్రెకు **రూ. 6,000** బీమా అందిస్తాం.



## ఆటో/ టాక్సీ

- సొంత ఆటో/టాక్సీ నడిపే వారికి ఇన్సూరెన్స్, ఫిట్‌నెస్, రిపేర్లు తదితర అవసరాల కోసం సంవత్సరానికి **రూ. 10,000** ఇస్తాం.



## జీవన బీమా

- 18 నుండి 60 సం॥రాలు లోపు ఉన్న ఏ పౌరుడైనా సహజంగా మరణిస్తే వారి కుటుంబానికి వైఎస్ఆర్ జీవన బీమా పథకం ద్వారా **రూ. 1,00,000** అందిస్తాం.

ఎస్సీ & ఎస్టీ


## ఎస్సీ, ఎస్టీ సంక్షేమం

- ఎస్సీలకు మూడు కార్పొరేషన్‌లు ఏర్పాటు చేస్తాం. (మాదిగలకు, మాలలకు మరియు రెల్లి తదితర కులాలకు)
- ఎస్సీ మరియు ఎస్టీ సబ్‌ప్లాన్‌ను పారదర్శకంగా అమలు చేస్తాం.
- ఎస్సీ, ఎస్టీలకు భూపంపిణీ కార్యక్రమంతో పాటు ఉచితంగా బోరు వేయించి ఇస్తాం.
- ఎస్సీ, ఎస్టీ, చెల్లెమ్మల వివాహానికి 'వైఎస్ఆర్ పెళ్లికానుక' గా **రూ. 1,00,000** ఇస్తాం.
- ఎస్సీ, ఎస్టీ కాలనీలలో మరియు గిరిజన తండాలలో ప్రతి ఇంటికీ **200** యూనిట్‌ల వరకు ఉచిత కరెంట్ ఇస్తాం లేదా సంవత్సరానికి **రూ. 6,000** నేరుగా చేతికే ఇస్తాం.
- గిరిజనులకు ప్రత్యేక జిల్లా ఏర్పాటు చేసి అందులో ప్రత్యేకంగా యూనివర్సిటీ, మెడికల్ కాలేజ్ మరియు ఇంజనీరింగ్ కాలేజ్ ఏర్పాటు చేస్తాం.
- 500 మంది జనాభా ఉన్న ప్రతి తండాను, గూడెంను పంచాయితీగా మారుస్తాం.
- ప్రతి ఐటిడిఏ పరిధిలోను ఒక సూపర్‌స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మిస్తాం.
- పోడు భూములను సాగు చేసుకునే గిరిజన రైతులకు యాజమాన్య హక్కు కల్పిస్తూ ఫారెస్ట్ రైట్స్ యాక్ట్ 2006 ప్రకారం గిరిజనులకు వైఎస్ఆర్ ఇచ్చిన హామీలను నెరవేరుస్తాం.
- ప్రమాదవశాత్తు ఎస్సీకి కాని, ఎస్టీకి కానీ చెందినవారు మరణిస్తే వారి కుటుంబానికి వైఎస్ఆర్ బీమా ద్వారా **రూ. 5,00,000** ఇస్తాం.
- ఎస్సీ & ఎస్టీ లబ్దిదారులకు ఇచ్చిన అసైన్మెంట్ భూములు, అత్తగారి సొత్తు అన్నట్టుగా సేకరించి, పట్టా భూములకు ఇస్తున్న విలువకంటే తక్కువ పరిహారం ఇవ్వడాన్ని పూర్తిగా అరికడతాం. అలా తీసుకునే భూములకు, పట్టా భూములకు ఇచ్చే పరిహారం కంటే 10% ఎక్కువ పరిహారం ఇచ్చేట్టుగా చట్ట సవరణ చేస్తాం.



## విద్య - నైపుణ్య శిక్షణ

- అధికారంలోకి రాగానే ఇప్పుడున్న ప్రభుత్వ స్కూళ్ళ ముఖచిత్రాలను (ఫోటోలు) మీ ముందు ఉంచుతాం. రెండేళ్ళలో వాటి దశ, దిశ మార్చి మారిన ముఖచిత్రాలు మరలా మీ ముందుంచుతాం. స్కూళ్లల్లో చదువుల ప్రమాణాలు మారుస్తాం. ప్రతి స్కూల్‌లోనూ ఇంగ్లీష్ మీడియం ప్రవేశపెడతాం. మాతృభాషకు తగిన ప్రాధాన్యం ఇచ్చేందుకు తెలుగు సబ్జెక్టును తప్పనిసరిగా ప్రతి విద్యార్థి / విద్యార్థినీ చదివేట్టుగా నిబంధన చేస్తాం. పుస్తకాలు, యూనిఫాంలు సరైన సమయానికి ఇస్తాం. మధ్యాహ్న భోజన నాణ్యతను పెంచుతాం. అవసరమైన మేరకు టీచర్ల ఉద్యోగాల భర్తీ పూర్తిస్థాయిలో చేస్తాం.
- ఇంజనీరింగ్ మరియు డిగ్రీ కళాశాలల్లో ప్రస్తుతం నేర్పబడే కోర్సులను ఉద్యోగఅవకాశాలకు అనుగుణంగా తీర్చి దిద్దుతాం. తదనుగుణంగా సాంకేతిక కళాశాలలకు పూర్తి సహాయ సహకారాలు అందించి ఉన్న కోర్సులను అప్‌గ్రేడ్ చేసి నైపుణ్య ప్రమాణాలు పెంచుతాం.
- ప్రయివేట్ స్కూళ్ళు, కళాశాలల ఫీజలు తగ్గింపు, ప్రమాణాల పెంపు, ప్రయివేటు టీచర్ల స్థితిగతులు మెరుగుపరిచేందుకు ఒక **రెగ్యులేటరీ కమీషన్** ఏర్పాటుచేసి ఆ కమీషన్ నేరుగా ముఖ్యమంత్రికే రిపోర్ట్ చేసే వీలు కల్పిస్తూ, తద్వారా మెరుగైన పరిస్థితులు తీసుకొస్తాం.



## జర్నలిస్టులు

- జర్నలిస్టులకు ఆయా ప్రాంతాలలో ఇంటి స్థలాలు ఏర్పాటు చేస్తాం.